
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 194 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.08.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# స్టేట్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

## ఫోన్ ట్యాపింగ్, ఓటుకు నోటు, ఎమ్మెల్యేల కొనుగోలు కేసుల డేటా ఇక్కడే !



మెహిదీపట్నం :అమృత్ తెలంగాణ: హైదరాబాద్ నాంపల్లిలోని స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)లో శనివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ల్యాబ్‌లోని మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ ల్యాబ్‌లో తొలుత మంటలు చెలరేగి నిమిషాల వ్యవధిలోనే ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది బయటకు పరుగులు తీసింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని 5 ఫైరింజన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చింది. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ఈ ప్రమాదంలో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయని తెలిసింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా? అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు.

ఏ వస్తువులు దగ్ధమయ్యాయో నిర్ధారణ కాలేదు : డీసీపీ శిల్పవల్లి

ల్యాబ్‌లో అగ్ని ప్రమాదంతో ఏ ఏ వస్తువులు దగ్ధమయ్యాయన్నది ఇంకా పూర్తిగా నిర్ధారణ కాలేదని ఖైరతాబాద్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. నేర పరిశోధనకు సంబంధించిన ఫైళ్లు, ఆధారాలు భద్రపరిచే ఎవిడెన్స్ లాబరేటరీ కార్యకలాపాలు ఈ భవనం నుంచే నిర్వహిస్తారని తెలిపారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌లో పనిచేస్తున్న వార్డు బాయ్ కృష్ణ మంటలను ఆర్పే ప్రయత్నంలో అపస్మారక స్థితిలోకి వెళ్లగా, అతడిని 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించామని చెప్పారు. ప్రమాదం జరిగిన సమయంలో ల్యాబ్‌లో నలుగురు ఉద్యోగులు ఉన్నారని, మంటలను గమనించిన వెంటనే వారు బయటకు వచ్చేశారని అన్నారు.

కీలకమైన కేసుల ఆధారాలన్నీ ల్యాబ్‌లోనే..

నాంపల్లిలో ఉన్న స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో భారీ అగ్నిప్రమాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రమాదంలో కీలకమైన ఆధారాలు అగ్నికి ఆహుతి అయ్యాయని తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పలు కీలక కేసులకు సంబంధించి ఆధారాలు కాలి బూడిదైనట్టు తెలుస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక రాజకీయ ప్రకంపనలు సృష్టించిన అనేక కేసులకు సంబంధించిన కీలక ఆధారాలు సైతం ఆ ల్యాబ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఫైల్స్ అన్నీ అగ్నికి ఆహుతైనట్టు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో భాగంగా స్వాధీనం చేసుకున్న హార్డ్ డిస్కులు, డిజిటల్ డేటా విశ్లేషణ ఇక్కడే జరుగుతున్నట్టు తెలుస్తోంది. వీటితోపాటు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసుకు సంబంధించిన ఆడియో, వీడియో రికార్డింగ్‌ల ఒరిజినల్ ఫైల్స్ ఇక్కడి కంప్యూటర్లలోనే నిక్షిప్తమై ఉన్నట్టు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయంగా సంచలనం రేపిన ఎమ్మెల్యేల కొనుగోలు యత్నం కేసులో స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, వాటికి సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులు సైతం ఇక్కడే ఉన్నట్టు తెలుస్తోంది.

# కాంగ్రెస్ హామీలెక్కడ?



రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: తులం బంగారం, రూ.4వేల పెన్షన్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ అమలు చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్లలోని పలు వార్డుల్లో పర్యటించి మాట్లాడారు. బీడీ కార్మికులకు పింఛన్ ఇచ్చిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని, సిరిసిల్ల కార్మికులకు బతుకుదెరువు కోసం కేసీఆర్ బతుకమ్మ చీరలు ఇచ్చారని అన్నారు. కులం, మతం మన కడుపులోకి బువ్వ పెట్టదని పట్టణ ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. బతుకునిచ్చిన కేసీఆర్ కావాలా..? బతుకు ఆగం చేసిన కాంగ్రెస్, బీజేపీలు కావాలా? మీరే ఆలోచించుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేస్తే కేసీఆర్, కేటీఆర్‌కు ఓటు వేసినట్టేనన్నారు.

# హెచ్ఎంలకు యాప్ కష్టాలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం (పీఎం పోషణ్)కు సంబంధించి ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) యాప్ కష్టాలను ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ ఉదయం పది గంటల్లోపు యాప్‌లో విద్యార్థుల వివరాలను పొందుపర్చాలి. నిబంధనలను పాటించకుంటే చర్యలుంటాయని అధికారులు భయాందోళనలకు గురిచేస్తున్నారు. కొన్ని సార్లు సాంకేతిక సమస్యలు, యాప్ సర్వర్ ఇబ్బందుల వల్ల పనిచేయని కారణంగా వివరాలు నమోదు చేయకుంటే ఆ రోజుకు సంబంధించిన బిల్లు మళ్లీ చేయడానికి వీలు కాదు. ఆ బిల్లు మంజూరుకు ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని హెచ్ఎంలు ఆందోళన చెందుతున్నారు. గతంలో పాఠశాలల నుంచి ఎంఆర్సీకి పంపిన వివరాల ఆధారంగా మధ్యాహ్న భోజన పథకం బిల్లులు తయారయ్యేవి. ఆ నెలలో విద్యార్థులకు వడ్డించిన కోడిగుడ్ల వివరాలను కూడా పొందుపరిచే వారు.

గతేడాది నవంబర్ నుంచి తెలంగాణ పాఠశాల విద్యాశాఖ యాప్‌లో మధ్యాహ్న భోజన పథకం వివరాలను పొందుపరచాలని ఆదేశించింది. వాటి ఆధారంగానే ఆన్‌లైన్‌లో బిల్లులు తయారవుతు న్నాయి. అందులో ఎంతమంది మధ్యాహ్న భోజనం తింటున్నారు అనే సమాచారం తప్ప ఆరోజు ఎన్ని కోడిగుడ్లు వాడుతున్నారు అనే సమాచారం పొందుపరిచే అవకాశమే లేదు. విద్యార్థులు కోడిగుడ్లు తినకున్నా వాటికి సంబంధించిన బిల్లు తయారవుతుంది. దీంతో బిల్లుల్లో చాలా తేడాలు వస్తున్నాయని హెచ్ఎంలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారంలో మూడు రోజులు కోడిగుడ్డు, మిగతా మూడు రోజులు రాగి జావా అందించాలి. ఈ ఏడాది రాగి జావా సరిగ్గా సరఫరా కాలేదనీ, చాలాసార్లు పిల్లలకు అందడం లేదని ప్రధానోపాధ్యాయులు అంటున్నారు.

# మోడీని చూసి ఓటు వేయాల్నా?



రంగారెడ్డి :అమృత్ తెలంగాణ: 'మోడీని చూసి స్థానిక ఎన్నికల్లో ఓటు వేయాలని బీజేపీ నాయకులు చెబుతుండ్రు.. 12 ఏండ్లుగా దేశానికే ఏమీ చేయనోడు.. ఇక మున్సిపాలిటీలకు వచ్చి ఏమీ చేస్తాడు.. బీఆర్ఎస్, బీజేపీది చీకటి ఒప్పందం.. ఇద్దరూ కలిసి కాంగ్రెస్‌పై కుట్రలు చేస్తుండ్రు.." అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'పెండ్లి పెద్దను చూసి పిల్లనిస్తే.. పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలి' అంటూ ఎద్దేవా చేశారు. మోడీని చూసి ఓటేస్తే, గల్లీ బీజేపీ నేతలు పని చేయకపోతే, మోడీని అడగలేం కదా అని అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగిలో శనివారం బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. రూ.38 వేల కోట్లతో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి పూనుకున్నారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడని చెప్పుకునే కేసీఆర్, రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు.

రంగారెడ్డి జిల్లా నాయకురాలు అని చెప్పుకుంటున్న సబితమ్మ కేసీఆర్‌ను ఎందుకు అడగలేదని అన్నారు. లక్ష్మీదేవిపల్లిలో రిజర్వాయర్‌కు సంబంధించి భూసేకరణ త్వరలోనే పూర్తి చేస్తామని, నిర్మాణానికి ప్రణాళికలు పూర్తి చేస్తామని తెలిపారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవేళ్లను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. తాండూర్‌కు అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, పరిగి, వికారాబాద్ మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. త్వరలో 'రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు రాబోతున్నాయి. కేసీఆర్ పదేండ్లు అధికారంలో ఉండి అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ రోడ్డు వేయలేకపోయారు. రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది చనిపోయారు. ఈ పాపం కేసీఆర్, సబితాఇంద్రారెడ్డిలదే..' అని సీఎం ఆరోపించారు. వికారాబాద్ ప్రపంచ స్థాయిలో పర్యాటక కేంద్రంగా మారబోతుందన్నారు.

'రాబోయే ఎనిమిదేండ్లు ఇందిరమ్మ రాజ్యమే కొనసాగుతుంది.. రాసిపెట్టుకొండ్రి..' అని అన్నారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే పెద్ద రాద్ధాంతం చేస్తున్నారని, ట్యాంపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వకపోతే ఏమి చేస్తారని ప్రశ్నించారు. కేసీఆర్ చరిత్ర తాను మార్చితే మారేది కాదన్నారు. 'దొంగ పాస్ పోర్టు, దొంగనోట్లు, దళితులను దగా చేసిన చరిత్ర ఆయనదని, తెలంగాణ చరిత్ర ఉన్నంత కాలం పాపాల భైరవుడి చరిత్ర చెరిగిపోదని' కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టి ప్రజాధనం వృథా చేశారని, గోదావరి జలాల ముసుగులో వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు.

కేసీఆర్ దళితులను మోసం చేస్తే.. దళితుడైన గడ్డం ప్రసాద్‌ను కాంగ్రెస్ స్పీకర్‌ను చేసిందన్నారు. మూసీని ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయన్నారు. వరదలు వచ్చినప్పుడు మూసీ సమీపంలోని ఇండ్లకు వెళ్లాలని బీజేపీ నేతలను కోరానని, వరదలు వచ్చినప్పుడు బీజేపీ నేతలు వెళ్లి ఉంటే మూసీలో కొట్టుకుపోయి కృష్ణానదిలో తేలేవాళ్లని అన్నారు. అనంతరం మహిళలకు రూ.567,69,00,000 స్త్రీ నిధి రుణాలను సీఎం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శాసన మండలి చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్ రెడ్డి, బుయ్యని మనోహర్‌రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకుల అక్రమ అరెస్ట్

వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్, జిల్లా కమిటీ సభ్యులు, సీఐటీయూ నాయకులు, ఆశ, అంగన్‌వాడీ నాయకులను శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఇండ్ల వద్ద పోలీసులు అక్రమ అరెస్టులు చేశారు. అరెస్టు అయిన వారిలో జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్, సతీష్, కుమార్, పార్టీ అభ్యర్థి శోభారాణి తదితరులు ఉన్నారు.

# జ్యోతిరావు పూలే విగ్రహ తొలగింపునకు యత్నం



రామచంద్రాపురం :అమృత్ తెలంగాణ: సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ సర్కిల్లో శివాజీ విగ్రహం పక్కనే.. గ్రామస్తులు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని పెట్టడం ఘర్షణకు దారితీసింది. పది రోజుల కిందట ఇదే సర్కిల్లో గ్రామానికి చెందిన కొందరు శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆ విగ్రహం పక్కనే శుక్రవారం జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయడం ఉద్రిక్తతకు దారితీసింది. జ్యోతిరావు పూలే విగ్రహానికి పలువురు గ్రామస్తులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ క్రమంలో రెండు విగ్రహాలకు సంబంధించి ఇరు గ్రూపుల మధ్య మాటా మాటా పెరగడంతో ఘర్షణకు దారి తీసింది. కొందరు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని తొలగించేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అక్కడే ఉన్న పోలీసులు వెంటనే ఇరువురినీ చెదరగొట్టారు. విగ్రహాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సంఘటనా స్థలాన్ని సైబరాబాద్ అడిషనల్ డీసీపీ ఉదయరెడ్డి, నార్సింగ్ ఏసీపీ రమణ గౌడ్ చేరుకొని అందర్నీ అక్కడి నుంచి పంపించి వేశారు. పూలే విగ్రహ తొలగింపు యత్నాన్ని పలు ప్రజాసంఘాలు ఖండించాయి.

దుండగులను కఠినంగా శిక్షించాలి : కేవీపీఎస్

తెల్లాపూర్‌లో పూలే విగ్రహాన్ని కాలుతో తన్ని కూల్చేందుకు ప్రయత్నించిన దుండగులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్‌బాబు రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు కొన్ని ఆధిపత్య శక్తులు పూలే విగ్రహాన్ని అక్కడ ఉంచేందుకు జీర్ణించుకోలేక ఈ దాడులు చేస్తున్నాయని తెలిపారు. శివాజీ విగ్రహం ముసుగులో మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. శివాజీ, పూలేకు పోటీ పెట్టి తమ రాజకీయం పబ్బం గడుపుకుంటున్నారని చెప్పారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టేందుకు మహనీయులను అడ్డం పెట్టుకోవద్దని కోరారు.

# అభివృద్ధి చేస్తే మూడ్రోజులుగా కేటీఆర్ ఇక్కడెందుకు?

రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: సిరిసిలను పదేండ్లలో కేటీఆర్ అభివృద్ధి చేసినట్టయితే ఆ పార్టీకి ప్రజలు ఓట్లు వేస్తారు.. కానీ కేటీఆర్ ఎలాంటి అభివృద్ధీ చేయకపోవడంతోనే మూడ్రోజులుగా ఇక్కడే ఉంటున్నారని, ఓటమి భయం అతనికి పట్టుకుందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. రాజన్న సిరిసిల్లలోని పలు వార్డుల్లో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ మహిళలకు రిజర్వేషన్ పెరగాలని అన్నారని, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో సగం మహిళలకు రిజర్వేషన్ కల్పించామని తెలిపారు. 'కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రేషన్ కార్డులు ఇచ్చాం. సన్న బియ్యం ఇచ్చాం. మహిళలకు ఫ్రీ బస్సు కల్పించాం..' అని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు సంకెళ్లు వేశారని గుర్తు చేశారు. రైతు అంటే అన్నం పెట్టేవాడని, అందుకే కాంగ్రెస్ రాగానే మద్దతు ధరతోపాటు బోనస్ ఇచ్చి సన్న ధాన్యం కొనుగోలు చేస్తోందని చెప్పారు.

# రాంనగర్ , దుర్గానగర్ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి, గంద్రత్ సుజాత ప్రచారం..



ప్రజలకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని బ్యాలెట్ నమూనా ద్వారా తెలియజేస్తున్న తెలంగాణ రాష్ట్ర కిషన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మరియు సీనియర్ మహిళ నాయకురాలు గంద్రత్ సుజాత



కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని చేతి గుర్తుకే మన ఓటు అని తెలియజేస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రామ్ నగర్, దుర్గానగర్ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా గడప గడప కు కాంగ్రెస్ పార్టీ ప్రచారం లో పాల్గొని చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత తో కలిసి ఇంటింటికి తిరుగుతూ వార్డులలో అన్ని మౌలిక సదుపాయాలు కావాలన్నా, పట్టణం అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేసారు.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్, 500 లకు గ్యాస్ సిలిండర్ ,రేషన్ కార్డులు, సన్నబియ్యం లాంటివెన్నో అందిస్తుందన్నారు.

# ఘర్ ఘర్ కార్ - హర్ ఘర్ కార్

## వార్డులు 6,7,8 ల్లో ఇంటింటికి ప్రచారంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్
## నిర్మల్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం
## గులాబీ మయమవుతున్న నిర్మల్ పట్టణం





మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీడీ కార్మికులతో మాట్లాడుతున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్ పక్కన ప్రజా నాయకుడు మాజీ కౌన్సిలర్ రాజేందర్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : నిర్మల్ పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా శనివారం సాయంత్రం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వార్డులు 6,7,8 లో గడపగడపకి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ సైనికులుగా వార్డు, పట్టణ ప్రజలకు సేవ చేయడానికి వస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులను కారుగుర్తుపైఓటువేసి గెలిపించాలని ఓటు అభ్యర్తించారు. జనంనుంచిఅందుతున్నవిశేషస్పందనతో తెలుస్తుందినిర్మల్మున్సిపాలిటీపైగులాబీజెండా రెపరే పలాడుతుందని అన్నారు.కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రాజేందర్ పాల్గొన్నారు

# సీఎం కప్ ఎంపిక పోటీలు ప్రారంభం ....
# పోటీలు మూడు రోజులపాటు కొనసాగింపు




పోటీలో పాల్గొంటున్న విద్యార్థులు



నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 7 అమృత్ తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్--2025-26లో భాగంగా నిర్మల్ జిల్లా స్థాయి క్రీడల ఎంపిక పోటీలు వాసవి వరల్డ్ స్కూల్ సమీపంలోని క్రీడా మైదానంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి సుమారు 800 మంది క్రీడాకారులు, 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. వాలీబాల్, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, నెట్‌బాల్, ఫుట్‌బాల్, చెస్ తదితర క్రీడల్లో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, జిల్లా క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కన్వీనర్ నిమ్మల శ్రీధర్ రెడ్డి, ఎల్లపల్లి సర్పంచ్ భీమ్ రావు, పారపెల్లి సర్పంచ్ విద్యాసాగర్ రెడ్డి, పాత ఎల్లాపూర్ పీఈటి సంఘ ప్రతినిధులు, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో కృషి చేయాలని - కాగజ్ నగర్ మున్సిపాలిటీ కోఆర్డినేటర్ ఆడే గజేందర్





అమృత్ తెలంగాణ అసిఫాబాద్ కొమురం భీం న్యూస్ కాగజ్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కావేటి సమ్మయ్య స్వగ్రామంలో ఎన్నికల వ్యూహాలపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ తో కలిసి కాగజ్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల కోఆర్డినేటర్ ఆడే గజేందర్ చర్చించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు 17వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కావేటి సమ్మయ్య కుమారుడు కావేటి విజయ్ తో, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి ఎన్నికల వ్యూహాలు, ప్రచార ప్రణాళికలు, ప్రజలతో మమేకమయ్యే కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో కృషి చేయాలని, ప్రజల సమస్యలను ప్రధానంగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు కాగజ్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు సమిష్టి కృషి చేయాలి తెలిపారు

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





సంబంధిత అధికారులతో మున్సిపల్ ఎన్నికలపై కలెక్టర్ అభిలాష అభినవ్ సమీక్ష

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 7 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో నిర్మల్ ఖానాపూర్ బైంసా మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై సంబంధిత నోడల్ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశ కీలకమని పేర్కొన్న కలెక్టర్, ఎన్నికలు నిష్పక్షపాతంగా, ఎటువంటి అంతరాయాలు లేకుండా జరిగేలా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ సిబ్బందికి సమగ్ర శిక్షణ ఇవ్వాలని, కౌంటింగ్ సిబ్బంది రాండమైజేషన్‌ను ఎన్నికల నిబంధనల ప్రకారం ఖచ్చితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాలెట్ బాక్సుల రవాణా, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ఎన్నికల సామగ్రి సరఫరా వంటి అంశాల్లో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో నిఘా వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, సీసీ కెమెరాలు, వీడియోగ్రఫీ, వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లను ముందుగానే తనిఖీ చేసి సిద్ధం చేయాలని ఆదేశించారు. సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, కౌంటింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులు, సిబ్బందికి సౌకర్యార్థం హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ నెల 8, 9 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అన్ని సదుపాయాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, వివిధ శాఖల నోడల్ అధికారులు భోజన్న, శ్రీనివాస్, శంకర్, రమణ, విష్ణువర్ధన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్వరాజ్, ఈ డి ఎం నదీమ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ జిల్లా మాల సంఘంలి ఆధ్వర్యంలో మాత రామబాయ్ అంబేద్కర్ జయంతి



మాల సంఘం అధ్యక్షులు కొప్పుల రమేష్ మరియు మాల సంఘం నాయకులు రమాబాయి జయంతి దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ జిల్లా మాల సంఘంలి ఆధ్వర్యంలో మాత రామబాయ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ ఆధ్వర్యంలో జిల్లా మాల సంక్షేమసంఘం లో జయంతి ని ఘనంగా నిర్వహించడంజరిగింది అంబేద్కర్ చదువుకునే సమయం లో రామబాయ్ఎంతో గొప్ప త్యాగం చేసింది అని తాను కన్నా పిల్లలు చనిపోతుఉన్న జాతి కోసం అంబెద్కర్ కష్ట పడటాని చేసిన మహా తల్లి అని కొప్పుల రమేష్ తెలిపారు ఈ కార్యక్రమం లో సింగరి అశోక్, ముచ్చ రఘు, మలపతి సుభాష్, బాజీరావు, పోచన్న, మల్లెల అశోక్ మొదలైన వారు పాల్గొన్నారు

# చోల్లేడుకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే నా లక్ష్యం




మునుగోడు :అమృత్ తెలంగాణ: చోల్లేడు గ్రామంలోని ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్నదే తమ లక్ష్యమని చోల్లేడు గ్రామ సర్పంచ్ కదిరె లింగయ్య యాదవ్ అన్నారు. శనివారం ఆ గ్రామంలో విద్యుత్ శాఖ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ అధికారులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలను , రైతులను విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..గ్రామంలో విద్యుత్ లూజు లైన్ లు , నూతన స్తంభాల ఏర్పాటు స్థలాలను పరిశీలించారు. గ్రామంలో తక్షణ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. సమస్య పెద్దదైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో లూజ్ లైన్లో సమస్యను, నూతన స్తంభాల ఏర్పాటు సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వనం అమరావతి ప్రసాద్, గ్రామ కార్యదర్శి పుష్ప, మాజీ సర్పంచ్ జనిగల మహేశ్వరి సైదులు, వార్డు సభ్యులు ప్రసాద్, స్వామి, రవి, వి విజయ్, బి శివకుమార్, పి సరిత రమేష్, జె విజయలక్ష్మి స్వామి, బొడ్డు స్వామి, మద్ది పారిజాత లింగయ్య, గ్రామ ప్రజలు వనం యాదయ్య, వనంం వెంకన్న, జి సాగర్ రెడ్డి, మద్ది పరమేష్, మండల విద్యుత్ శాఖ ఏ ఈ, లైన్మెన్, హెల్పర్స్ తదితరులున్నారు.

# మున్సిపాలిటీలో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా కంది శ్రీనివాస రెడ్డి ప్రచారం.



కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ కంది శ్రీనివాస్ రెడ్డి పక్కన గంద్రత్ లక్ష్మి గజేందర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 36వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గంద్రత్ లక్ష్మి రాజేందర్ తరుపున పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేపట్టారు. వార్డులలో అన్ని మౌలిక సదుపాయాలు కావాలన్నా, పట్టణం అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేసారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# తప్పినలిపెను ప్రమాదం..మద్యం మత్తులో లారీ డ్రైవర్.

గత 20 రోజుల క్రితం జరిగిన ప్రమాదం మర్చిపోకముందే మరో ప్రమాదం..... ఆందోళన చెందుతున్న రోడ్డుపక్క నివాసాలు ఉన్నవారు......



రాంపూర్ లో ఇంటి కాంపౌండ్ వాల్ ను ఢీ కొట్టిన లారీ



తప్పిన పెను ప్రమాదం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఫిబ్రవరి 7 అమృత్ తెలంగాణ నర్సాపూర్ మండలంలోని రాంపూర్ గ్రామంలో గత 20 రోజుల క్రితం జరిగిన లారీ ప్రమాదం మర్చిపోకముందే శుక్రవారం అర్థ రాత్రి సమయంలో మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ జిలాని పటాన్, తన లారీని అతివేగంగా మద్యం మత్తులో జోగుతూ ఆజాగ్రత్తగా భైంసా వైపు నుండి నిర్మల్ వైపు వెళ్ళుచుండగా మార్గమధ్యలో రాంపూర్ గ్రామంలో లారీ అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టును ఢీ కొట్టి అయ్యవారోళ్ల రమణ ఇంటి కాంపౌండ్ వాల్ని ఢీకొట్టగా కాంపౌండ్ వాల్ పూర్తిగా పడిపోవడంతో ఇంట్లో నిద్రిస్తున్న వారు భయభ్రాంతులకు గురై వెంటనే వెళ్లి చూడగా లారీ ఢీ కొట్టినట్లు గుర్తించడం జరిగింది కిరాయికి ఉ ంటున్న మహమ్మద్ నసిర్, లారీ డ్రైవర్ పై తగు చర్య తీసుకోగలరని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగ కేసు నమోదు చేసి విచారణ చేపట్టి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గణేష్ తెలిపారు

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి

## బీజేఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రచారం....




మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బిజెపి కార్యకర్తలతో బీజేఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి




బిజెపికి ఓటు వేయాలని మహిళను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 7 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బిజెపి ఎమ్మెల్యే బిజెఎల్పి నేత ఎలేటి మహేశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో బిజెపి పార్టీ మున్సిపల్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మల్ అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్రాన్నికి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలను గుర్తు చేస్తూ మళ్లీ రెండు సంవత్సరాల తర్వాత బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని నిర్మల్ అభివృద్ధికి బిజెపి పార్టీ తోటే సాధ్యమని ప్రతి వార్డును అభివృద్ధి చేసి ప్రజల సంక్షేమానికి పాటుపడతామని బిజెపి కౌన్సిలర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి గిఫ్టుగా అందిద్దామని ఆయన తెలిపారు ఈ ప్రచార కార్యక్రమంలో , కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారంపై కఠిన చర్యలు తప్పవు -- డీఎస్పీ జీవన్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా, ఫ్లెక్సీలు, బ్యానర్లు, బహిరంగ ప్రకటనల ద్వారా ప్రజలను రెచ్చగొట్టేలా, అభ్యర్థులను కించపరిచేలా పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తప్పవని అదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి హెచ్చరించారు. "విజేతలు వీరే, వీరు ఓడిపోతున్నారు" అంటూ గెలుపోటములను ప్రభావితం చేసేలా ముందస్తు అంచనాలు చేయడం, ఇతర అభ్యర్థులు లేదా వర్గాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం, తప్పుడు ప్రచారం చేయడం, ద్వేష భావాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టడం చట్టరీత్య నేరమని తెలిపారు. సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు, ఆడియోలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, బహిరంగ ప్రకటనల రూపంలో ఎన్నికలపై ప్రభావం చూపేలా చేసే చర్యలు చేసినా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు చేసిన అదేపు ప్రవీణ్ ం/శీ రాజన్న, తాటిగూడ నివాసిపై అదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనల ఉ ల్లంఘునకు పాల్పడిన వారిపై ఎలాంటి సడలింపులు ఉండవని, ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డీఎస్పీ జీవన్ రెడ్డి సూచించారు. ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థుల పై దుష్ప్రచారం చేసిన, వారి వ్యక్తిగత వివరాలపై సమాజానికి తెలియజేసేలా సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన, అభ్యర్థుల వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే ప్రవర్తించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.




అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి

# ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



మెడికల్ షాపును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్



ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్



ఆస్పత్రిలో రోగులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 7 అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని మాతా, శిశు ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌పేషంట్, ఔట్‌పేషంట్ వార్డులు, ఆపరేషన్ థియేటర్, రక్తపరీక్షల గది, స్కానింగ్ కేంద్రం, టీకాల గది, చిన్నారులకు పాలిచ్చే గది, మందుల గది, మరుగుదొడ్లు తదితర విభాగాలను పరిశీలించారు. పలు రిజిస్టర్లను తనిఖీ చేసి, అన్ని విభాగాల్లో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అవసరమైన టీకాలు, మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నపిల్లల వైద్య విభాగాన్ని పరిశీలించి, నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. చికిత్సల కోసం వచ్చిన మహిళలతో మాట్లాడిన కలెక్టర్, ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవలపై వాకబు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలతో మెరుగైన వైద్యం అందుతుందని భరోసా కల్పించారు. పార్కింగ్ సమస్యలు లేకుండా చూడాలని, భద్రతా బందోబస్తు పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆర్ఎంవో రమేష్, విభాగాధిపతి సరోజ, ప్రోగ్రాం ఆఫీసర్ సౌమ్య, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ ధనలక్ష్మి, తహసిల్దార్ రాజు, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలో వార్డులు 22,24,21,23,01 and 02 వార్డుల లో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ముమ్మర ప్రచారం

## ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యంగా ఈ అంశాలను ప్రస్తావించారు:

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ గాంధీ చౌక్, శివాజీ చౌక్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను టోపుడు బండ్ల తొలగింపుతో శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. INC, AIMIM, BRS పార్టీలు కలిసి MIM పార్టీని చైర్మన్ చేయడానికి కుట్ర చేస్తున్నాయని, AIMIM నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ స్వయంగా చెప్పారని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వధశాల (Slaughter House)ను పట్టణానికి 15 కి.మీ. దూరానికి తరలించామని, ఇప్పుడు కొన్ని పార్టీలు మళ్లీ పట్టణంలోకి తీసుకురావాలని చూస్తున్నాయని విమర్శించారు. గత BRS ప్రభుత్వం, ప్రస్తుతం INC ప్రభుత్వం రైల్వే అండర్ బ్రిడ్జ్ (RUB), ఓవర్ బ్రిడ్జ్ (ROB) పనులకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. తాను కృషి చేసి ఇటీవలే రూ.109 కోట్లు జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయించానని చెప్పారు. ఆదిలాబాద్‌లో కొత్త విమానాశ్రయం వల్ల యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగి, ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. విధవలు, వృద్ధులు తదితరులకు సంబంధించిన పెన్షన్ల పెంపు అంశాన్ని ప్రభుత్వ స్థాయిలో లేవనెత్తానని, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రస్తుతం ఆదిలాబాద్‌కు దీజీపీ ఎమ్మెల్యే, దీజీపీ ఎంపీ ఉన్నారని, ఇప్పుడు మున్సిపల్ చైర్మన్ పదవిని కూడా గెలుచుకునే చారిత్రాత్మక అవకాశం ఉందని అన్నారు. అందుకే ప్రజలు బీజేపీ కౌన్సిలర్లకు ఓటు వేసి అభివృద్ధికి బాట వేయాలని కోరారు. బీజేపీ నాయకత్వంలోనే ఆదిలాబాద్ పట్టణం అన్ని ఝుతీంం అభివృద్ధి చెందుతుందని, CC roads, drains mariyu శాశ్వత పరిష్కారాలు లభిస్తాయని తెలిపారు. చివరగా, ఆదిలాబాద్ భవిష్యత్తు, యువత ఉద్యోగాలు, మహిళల భద్రత, పేదల సంక్షేమం కోసం బీజేపీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని శ్రీ పాయల్ శంకర్ గారు ప్రజలకు పిలుపునిచ్చారు.




# మండల స్థాయిలోనే ప్రజా సమస్యల పరిష్కారం -- ప్రతి సోమవారం 'మండల ప్రజావాణి' జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లా ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలోనే మండల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇక నుండి ప్రతి సోమవారం మండల ప్రజావాణి కార్యక్రమం సంబంధిత ఎం.పి.డి.ఓ కార్యాలయాల్లో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ ఫిర్యాదుల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ మండల కేంద్రంలోని ఎం.పి.డి.ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార సహాయక కేంద్రం (ఐఎఫ్సి) లోనే ఫిర్యాదులను సులభంగా డిజిటల్ విధానంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఫిర్యాదు నమోదు అనంతరం రసీదు పొందడంతో పాటు సంబంధిత అధికారిని వ్యక్తిగతంగా కలిసి తమ సమస్యను వివరించే అవకాశం ఉ ంటుందని చెప్పారు. నమోదైన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారి 30 రోజుల్లోగా చర్య తీసుకున్న నివేదిక (ూు=) సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మండల కార్యాలయానికి వెళ్లలేని వారు ఇంటి నుండే ఆన్‌లైన్ ద్వారా తమ ఫిర్యాదులను నమోదు చేసుకునే సదుపాయం కూడా కల్పించబడిందన్నారు. ఇందుకోసం https://prajavani.cgg.gov.in/ yîuÙ™dÕ{ÙýË Adilabad Pilot లింక్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని, అదే లింక్ ద్వారా ఫిర్యాదు స్థితి, అధికారుల జవాబులను కూడా పరిశీలించవచ్చని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు కేంద్రంలో పెన్షన్లు, ఉపాధి హామీ, రేషన్ కార్డులు, రైతు బీమా, భూ సమస్యలు, తాగునీటి సమస్యలు తదితర ప్రజా సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించబడతాయని తెలిపారు. కావున జిల్లా ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



# అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి7 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్‌తో కూడిన వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. 2026--28 సంవత్సరాలకు గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయబడతాయని పేర్కొన్నారు. మీడియా యాజమాన్యాలు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఆ జాబితాలో ఉన్న అభ్యర్థులు హ్ట్టూం:// అజూతీ.వశ్రీఖఅస్త్రుఖు.ప్రశీఙ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 9వ తేదీ నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.



: కలెక్టర్ అభిలాష అభినవ్

# స్వచ్ఛంద గా రక్తదానం

## ప్రోత్సహిస్తున్న హమారా సహారా టీమ్ భైంసా టౌన్ ప్రెసిడెంట్ తంజీత్ కాషిఫ్ స్ఫూర్తితో ముందుకు వచ్చిన ఆర్మీ జవాన్ షేక్ ఉస్మాన్




రక్తదానం చేస్తున్న ఆర్మీ జవాన్

నిర్మల్ జిల్లా భైంసా ఫిబ్రవరి 7 అమృత్ తెలంగాణ రక్తదానం లో హమారా సహారా యూత్ చేస్తున్న సేవలకు తన వంతు సహకారం ఉండాలి అనే ఉద్దేశంతో ఆర్మీ విధులలో దేశ సేవ చేస్తూ ఇంటికి వచ్చిన సమయం లో సమాజ సేవలో భాగంగా రక్తదానం చెయ్యాలి అని నిర్ణయించుకున్నారు. సమయం ఉన్నప్పుడు హమారా సహారా యూత్ స్టేట్ ప్రెసిడెంట్ అయూబ్ అహ్మద్ గారు మరియు భైంసా టౌన్ ప్రెసిడెంట్ తంజీత్ కాషిఫ్ గారి ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదానశీ చేశారు. ఇలానే ప్రతి యువకులు ముందుకు రావాలి అని కాషిఫ్ గారు అన్నారు. ప్రతి మూడు నెలలకి ఒకసారి రక్తదానం చెయ్యండి అండి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో హమారా సహారా స్టేట్ ప్రెసిడెంట్ అయూబ్ అహ్మద్ గారు మరియు భైంసా టౌన్ ప్రెసిడెంట్ తంజీత్ కాషిఫ్ గారు మరియు ఇర్షాద్ హుస్సేన్ ఇంకా బ్లడ్ బ్యాంకు సిబ్బంది గోపాల్ జాదవ్ పాల్గొన్నారు

# ఏడో వార్డులో పద్మ విస్తృత ప్రచారం..



భువనగిరి.అమృత్ తెలంగాణ:భువనగిరి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏడవ వార్డు అభ్యర్థి కుక్కదువు పద్మ సోమయ్య శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు.

# 62 కిలోల గంజాయి దహనం




అమృత తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి– అదిలాబాద్ జిల్లా గంజాయి డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో గంజాయి దహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిధిలో నమోదైన మొత్తం 14 కేసుల్లో పట్టుబడిన గంజాయిని చట్టపరమైన విధానాల ప్రకారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 62 కిలోల గంజాయిను నిర్మూలించారు. అందులో 52.5 కిలోల గంజాయి మొక్కలు (220 మొక్కలు) మరియు 9.5 కిలోల ఎండు గంజాయిను దహనం చేశారు. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి వద్ద ఉన్న శ్రీ మెడికేర్ సర్వీసెస్ సెంటర్లో గంజాయి దహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. సురేందర్ రావు, డీసీఆర్‌బీ సిబ్బంది మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తారని అధికారులు తెలిపారు.


# కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలను చూసి ఓట్లు వేయండి



చండూరు :అమృత్ తెలంగాణ: ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించి కెసిఆర్ ప్రవేశపెట్టి పథకాలను చూసి ఓట్లు వేయాలని బి ఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ పట్టణంలో 2,8 వార్డులో అభ్యర్థులు ఆ నపర్తి శేఖర్, గన్నూరు జనార్ధన్ అభ్యర్థుల ఉద్దేశించి కస్తా ల రోడ్ షో లో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత రెండు సంవత్సరకాలంలో తెలంగాణ అంత అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఏక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి అన్నారు. తాను గత ప్రభుత్వంలో రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తిచేస్తే, ఇప్పుడు వచ్చి నేనే లైట్లు వేశా, నేనే రోడ్లు వేశా అని గొప్పలు చెప్పుకుంటూ కొబ్బరికాయ కొట్టుకుంటూ శిలాఫలకాలు వేస్తున్నాడే తప్ప ఎలాంటి అభివృద్ధి చేయని విషయం అందరికీ తెలిసిందేనన్నారు. అమృత్ పథకం కింద తాను మంజూరు చేయించిన రూ.12 కోట్లల్లో ఇంకా రూ.6 కోట్ల నిధులు మున్సిపాలిటీలో మరుగుతున్నట్లు తెలిపారు.

# అత్యంత నిరుపేద కుటుంబాల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

## సమవేషి అజీవిక యోజన పథకానికి నార్నూర్ మండలం ఎంపిక జిల్లా కలెక్టర్ రాజర్షి షా






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి గ్రామీణ ప్రాంతాల్లోని అత్యంత నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం నూతనంగా సమవేషి అజీవిక యోజన పథకాన్ని ప్రవేశపెట్టనుందని సెర్ప్ సీఈఓ డి. దివ్య తెలిపారు. ఈ పథకం అమలుకు ఎంపికైన ఆదిలాబాద్, మహబూబాబాద్, జోగులాంబ గద్వాల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లతో శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ, తెలంగాణ ఇన్‌క్లూజివ్ లైవ్లీహుడ్ ప్రోగ్రామ్ సేవలను మరింత విస్తృతం చేస్తూ అత్యంత వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, పీవీటీజీ ఇతర అణగారిన వర్గాల కోసం ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. 36 నెలల కాలపరిమితితో అమలయ్యే ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపికైన కుటుంబాలకు కన్సంప్షన్ సపోర్ట్ గ్రాంట్ ఉత్పాదక ఆస్తుల పంపిణీ, జీవనోపాధి శిక్షణ, ఆర్థిక అక్షరాస్యత, సామాజిక సాధికారతపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు వివరించారు. ముఖ్యంగా ఐసీడీఎస్, ఎన్‌హెచ్‌ఎమ్, పోషణ్ అభియాన్ వంటి ప్రభుత్వ పథకాలతో సమన్వయం చేసుకుంటూ నిరుపేద మహిళలు, పిల్లల ఆరోగ్యం, పౌష్టికాహార మెరుగుదలకు కృషి చేయాలని సూచించారు. ఈ పథకం ద్వారా నిర్దేశిత మండలాల్లో అర్హులైన కుటుంబాలను గుర్తించి, వారిని దశలవారీగా పేదరికం నుండి బయటకు తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో సాప్ పథకం అమలుకు నార్నూర్ మండలాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గాదిగూడ మండలాన్ని కూడా ఈ పథకం అమలుకు ప్రతిపాదించాలని సెర్ప్ సీఈఓను కోరినట్లు పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 11న పోలింగ్‌కు స్థానిక సెలవు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఫిబ్రవరి 11 (బుధవారం)న స్థానిక సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలు జరిగే పురపాలక సంఘాల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలు ఆ రోజున మూసివేయబడతాయని పేర్కొన్నారు. ఉద్యోగులు, కార్మికులు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా దుకాణాలు, కర్మాగారాలు, పారిశ్రామిక సంస్థలకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు భారతీయ ఎన్నికల ఆంక్షలు అమల్లో ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి అంటే ఫిబ్రవరి 9 సాయంత్రం 5 గంటల నుంచి బహిరంగ సభలు, ఊరేగింపులు నిషేధమని, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే విధంగా సినిమాలు, టీవీ లేదా ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారం చేయరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలతో పాటు రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా విధించే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

# ట్రెడిషనల్ గాళ్ ఐశ్వర్య లక్ష్మి నయా లుక్....



తెలుగు తమిళ మలయాళ పరిశ్రమల్లో వరుస చిత్రాల్లో నటిస్తోంది ఐశ్వర్య లక్ష్మి. నటిగా ఇప్పటికే తనదైన మార్క్ విలక్షణ నటనతో అలరించిన ఈ బ్యూటీ కెరీర్ పరంగా దూసుకెళుతోంది. ఇటీవలే గ్రేట్ వెటరన్ డైరెక్టర్ మణిరత్నం తెరకెక్కించిన పొన్నియన్ సెల్వన్ -1 (పీఎస్ 1)లో అద్భుత పాత్రతో ఆకట్టుకుంది. కార్తీతో లక్ష్మి రొమాన్స్ ఆకట్టుకుంది.ప్రస్తుతం ఈ భామ మమ్ముట్టి- దుల్కార్ సల్మాన్ లాంటి టాప్ స్టార్లు నటిస్తున్న మలయాళ చిత్రాల్లో నటిస్తోంది. మరోవైపు ఐశ్వర్య లక్ష్మి నటించిన తదుపరి చిత్రం కుమారి ఈ శుక్రవారం థియేటర్లలోకి విడుదలై ఆకట్టుకుంది. అలాగే ఐశ్వర్య లక్ష్మి- నవీన్ చంద్ర- కార్తీక్ సుబ్బరాజ్ -చారుకేష్ శేఖర్ వారి తెలుగు చిత్రం అమ్ము ఓ ప్రయోగం. ఇది గృహహింస బాధితురాలి వెతలపై సినిమా. అమెజాన్ ప్రైమ్ వీడియో మొదటి తెలుగు ఒరిజినల్ ఫీచర్ ఫిల్మ్ అయిన అమ్ము తో తెలుగులో అడుగు పెట్టింది.ఐశ్వర్య తన భర్త (నవీన్ చంద్ర) నుండి గృహహింసను ఎదుర్కొంటున్న మహిళగా నటించింది. ఒక పోలీసు నేరస్థుడు అయినప్పుడు అమ్ము ఎక్కడికి వెళుతుంది? అక్టోబర్ 19 నుంచి ఈ సిరీస్ ఓటీటీలో ప్రసారం అవుతోంది. దర్శకనిర్మాత కార్తీక్ సుబ్బరాజ్ ఈ క్రియేటివ్ స్టోరీతో నిర్మాతగా మారారు. ఈ చిత్రానికి అతని అసోసియేట్ చారుకేష్ శేఖర్ దర్శకత్వం వహించారు.ఇక సోషల్ మీడియాల్లోను ఐశ్వర్య లక్ష్మి జోరుగానే ఉంది. అయితే ఇక్కడ ఇతర నాయికలతో పోలిస్తే ఎంతో ట్రెడిషనల్ అవతార్ లతో ఆకట్టుకుంటోంది. తాజాగా ఐషూ ఎంచుకున్న వైట్ అండ్ వైట్ డ్రెస్ దానికి కాంబినేషన్ గా పచ్చలు పొదిగిన ముత్యాల హారంతో ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. నటనలో మేటి అని నిరూపిస్తున్న ఈ బ్యూటీ మునుముందు టాలీవుడ్ లో మరింతగా మెరుస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. లెటజ్ వెయిట్ అండ్ సీ..

# మందాకినీపై కేసు వేయాలట..



నటి డిమాండ్ ఆకర్షణీయమైన గాజు కళ్లు.. అద్భుత నటప్రతిభతో మాయాజాలం సృష్టించిన నాటిమేటి నటి మందాకిని. ఆకర్షణీయమైన గాజు కళ్లు.. అద్భుత నటప్రతిభతో మాయాజాలం సృష్టించిన నాటిమేటి నటి మందాకిని. 90లలో హిందీ చిత్రసీమతో పాటు తెలుగు, తమిళ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. సూపర్ స్టార్ కృష్ణ నటించిన చిత్రంలో మందాకిని నటన, గ్లామర్ షోని తెలుగు ప్రజలు అంత తేలిగ్గా మర్చిపోలేరు. గ్లామర్ ఎలివేషన్ కి హద్దులు నిర్దేశించిన రోజుల్లోనే మందాకిని అందాల ఆరబోతతో యువతరాన్ని వెర్రెత్తించింది. అయితే ఇప్పుడు ఈ నటిని అరెస్ట్ చేయాలని కోరుతోంది మోడ్రన్ డే నటి గెహనా వశిష్ఠ్. ఇటీవల ఓటీటీ షోలో అసభ్యత కారణంగా మహిళా కమీషన్ ఆగ్రహానికి గురైన తన టీమ్ కి మద్దతుగా నిలుస్తూ గెహనా వశిష్ఠ్ చేసిన కామెంట్లు ఇప్పుడు చర్చగా మారాయి. హౌస్ అరెస్ట్ షో అసభ్యత, అశ్లీల భంగిమల కారణంగా.. హోస్ట్ అజాజ్ ఖాన్, ఉలు యాప్ సీఈవోలకు మహిళా కమీషన్ సమన్లు పంపడంతో ఇది చర్చగా మారింది. ఈ సందర్భంగా హౌస్ అరెస్ట్ నటి గెహనా వశిష్ఠ్ మాట్లాడుతూ... సినిమాల్లో రెచ్చిపోయి కనిపించే ప్రియాంక చోప్రా, రాధికా ఆప్టే, రణ్ వీర్ సింగ్ లపైనా కేసులు నమోదు చేయాలని, హద్దులు చెరిపేసిన శృంలిగార సన్నివేశాల్లో నటించిన నాటి మేటి నటి మందాకినిపైనా ఆరోపణలు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. వారంతా గ్లామర్ షో చేసారు. కానీ వారిపై ఎందుకు మీరంతా ఆరోపించలేదు? అని కూడా నిలదీసారు గెహనా. లక్షలాది మంది ఫాలోవర్స్ ఉన్న వారిని కూడా సమానంగా ట్రీట్ చేయాలి కదా? అని అడిగారు. నీలిచిత్రాలు చూసేవారిపై ఎందుకు చర్యలు తీసుకోరు? డిజిటల్ రంగంలో సెన్సార్ షిప్ ఎందుకు లేదు? అని కూడా ప్రశ్నించారు. హౌస్ అరెస్ట్ ప్రచార వీడియోలో అసభ్యత కారణంగా ఈ వివాదం మొదలైంది. ఈ వివాదంపై నటి గెహనా వశిష్ఠ్ తనదైన శైలిలో స్పందించింది. మేటి కథానాయిక మందాకిని 1980లలో పాపులర్ నటి. దశాబ్దం పాటు అగ్ర కథానాయికగా కొనసాగింది. కానీ వ్యక్తిగత జీవితంలో గ్యాంగ్ స్టర్ దావూద్ ఇబ్రహీంతో ముడిపెడుతూ కథనాలు రావడంతో కెరీర్ నాశనం అయింది. 2006లో తన 82 వయసులో మందాకిని మరణించారు.

# మన సూపర్ హీరోల్ని చూసి విజిల్స్ వేస్తాను: నాగార్జున



ఒక వ్యక్తి తన పిడికిలిని పైకి ఎత్తితే 20 మంది పడిపోతారు.. అది అసాధారణంగా కనిపిస్తుంది! అని మీరు అనవచ్చు. ఈ సౌత్ సినిమాలన్నీ బాక్సాఫీస్ రికార్డులను సృష్టించాయి. నటీనటులు సాంకేతిక నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు దక్కింది. ఆసక్తికరంగా ఈ సినిమాలన్నీ మాతృభాషలో కంటే హిందీ బెల్ట్ లో భారీ వసూళ్లను సాధించాయి. తాజాగా వేవ్స్ 2025 సమ్మిట్ లో కింగ్ నాగార్జున మాట్లాడుతూ.. తాను థియేటర్లలో ఇలాంటి సినిమాలు, పాత్రలను చూసేందుకు ఇష్టపడతానని అన్నారు. సినిమాలు రెండూ తెలుగులో కంటే ఉత్తరాదిలో ఎక్కువ డబ్బు సంపాదించాయి. పుష్ప లాంటి కథలను మనం ఇంతకు ముందు తెలుగులో చూశాము. కానీ పుష్ప సినిమాలో లార్జర్ దేన్ లైఫ్ హీరో కనిపించాడు. ఉత్తరాదిలో – బీహార్, యుపి, పంజాబ్ ప్రజలు పుష్పరాజ్ .. కెజిఎఫ్ రాకీభాయ్ .. బాహుబలి వంటి లార్జర్ దేన్ లైఫ్ హీరోలను చూడాలనుకున్నారు. భారతీయ ప్రజలు ఒత్తిళ్లను అధిగమించేందుకు సినిమా తెరలపై మాయాజాలాన్ని చూడాలనుకుంటున్నారు. లార్జర్ దేన్ లైఫ్ పాత్రలతో పాటు మంచి కథను జోడించి సినిమాలు తీస్తే బాక్సాఫీస్ వద్ద విజయాలు సాధించడం సాధ్యమేనని నాగ్ అన్నారు.




# రంగు రంగు రెక్కల సీతాకోక చిలుక..!



బాలీవుడ్ లో కొంతమంది భామలు రెగ్యులర్ గా వార్తల్లో ఉండాలని ఆరాటపడతారు. అలా ఉంటేనే అవకాశాలు వస్తాయన్న ఆలోచన కూడా ఉంటుంది. అందుకే ప్రతి విషయంలో తమ సందడి అందరికి తెలిసేలా చేస్తారు. స్టార్ ఫ్యామిలీ నుంచి వచ్చిన వారైతే ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటారు. మీడియా అటెన్షన్ మొత్తం వారి మీదే ఉండేలా చూసే బాలీవుడ్ స్టార్స్ లో శ్రీదేవి తనయ జాన్వి కపూర్ ఒకరు. వరుస సినిమాలతో సందడి చేస్తున్న అమ్మడు రెగ్యులర్ గా వార్తల్లోనూ ఉంటుంది. రీసెంట్ గా మిలి సినిమా ప్రమోషన్స్ కోసం మరింతగా చురుగ్గా పాల్గొన్నది జాన్వి. అక్కడ ఇక్కడ అనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కా జాన్వి సినిమా ప్రమోషన్స్ చేస్తూ వచ్చింది. హీరోయిన్ గా నటించడమే కాదు ప్రమోషన్స్ లో కూడా తను పాల్గొంటూ సినిమాకు సపోర్ట్ గా నిలుస్తుని. మిలి సినిమా తండ్రి బోనీ కపూర్ నిర్మించడం వల్ల సినిమా మీద ఇంకా ఎక్కువ శ్రద్ధ చూపించింది జాన్వి కపూర్. ఫ్రైడే రిలీజైన మిలి సినిమా పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. అయితే ఆల్రెడీ మళయాళ వర్షన్ చూసిన ఆడియన్స్ కి ఈ సినిమా అంతగా ఎక్కకపోవచ్చు. సినిమా ప్రమోషన్స్ కోసమో లేక రెగ్యులర్ గానో కానీ లేటెస్ట్ గా తన లెహంగా కాస్ట్యూం తో ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది జాన్వి కపూర్.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com